

కంది మండలం పరిధిలోని

# జుల్కల్ గ్రామంలో విషాదం


-భర్త మరణంతో మానసికంగా కృంగిపోయి మమత ఇద్దరు పిల్లలను చంపి, ఆమె ఆత్మహత్యకు పాల్పడిన ఘటన

-ఘటన స్థలానికి చేరుకొని, క్లూ టీమ్స్ సహాయామతో పరిస్థితిని సమీక్షించన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్




సోమవారం 30-3-2026 పేజీలు : 4

4 లో..




# అందోలు మళ్లీ ఎస్సీ రిజర్వుడుగానే ఉండనుందా..

మిగతా 6లో...

- 1952 తొలిసారి ఎన్నికలు ఆ పై ఓ దశాబ్ద కాలం అన్ రిజర్వుడ్ గా
- 1967లో ఎస్సీ రిజర్వుడు గా మారి, ఆరు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వుడ్ గానే - నియోజకవర్గాల పునర్విభజనలో మారనున్న బౌండరీలు
- అదే జరిగితే అందోలు మళ్లీ ఎస్సీ రిజర్వడ్ గానే ఉంటుందనే జోరు చర్చ- అసంతృప్తి వ్యక్తపరుస్తున్న ఆశావాహులు
- అల్లాదుర్గం లేదా వట్పల్లి కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త నియోజకవర్గం ఓపేన్ మహిళ లేదా ఎస్సీ మహిళగా ఉండే చాన్స్

**అందోలు, మార్చి29, (ప్రజా జ్యోతి):** అందోలు మళ్లీ ఎస్సీ రిజర్వుడు గానే ఉండనుందా ఆరు దశాబ్దాల తర్వాత కూడా అందోలులో ఎస్సీ రిజర్వేషన్ కొనసాగనుందా అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నియోజకవర్గాల బౌండరీలు మారినా అందోలు అన్ రిజర్వుడు గా మారే దాఖలాలు సమీప భవిష్యత్తులో అగుపించడం లేదనే పుకార్లు స్థానికంగా షికారు చేస్తున్నాయి. నియోజకవర్గం ఏర్పడిన తొలినాళ్లలో దశాబ్ద కాలం అన్ రిజర్వుడ్ గా



జాతీయ మెగా లోక్ అదాలత్‌లో

# అపూర్వ స్పందన

4868 కేసుల్లో విజయవంతంగా రాజీ

సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన రూ: 1.42 కోట్లు తిరిగి బాధితులకు అందేలా కోర్ట్ ఆదేశాలు

అద్భుత సమన్వయం, అంకితభావంతో లోక్-అదాలత్‌ను సక్సెస్ చేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందిపై ఎస్పీ ప్రశంసలు

2 లో..

## అత్యంత మహిమాన్విత క్షేత్రం

# ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం : కలెక్టర్

భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత

దుర్గామాత ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి.

కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు,

ఏడుపాయల వన దుర్గ భవాని మాతనుదర్శించు కున్న జిల్లా కలెక్టర్ దంపతులు



మెదక్ (ప్రజాజ్యోతి ) 29 మార్చి ఏ

మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం అని.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకు ని మొక్కులు చెల్లించుకు న్నారు.ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఏడుపాయల దుర్గా భవానీ దేవత యొక్క అత్యంత గౌరవనీయమైన మందిరంగా పేర్కొన్నారు .

మిగతా 4లో...

# జాతీయ మెగా లోక్-అదాలత్‌లో అపూర్వ స్పందన - 4868 కేసుల్లో విజయవంతంగా రాజీ

**సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన రూ: 1.42 కోట్లు తిరిగి బాధితులకు అందేలా కోర్ట్ ఆదేశాలు**

**అద్భుత సమన్వయం, అంకితభావంతో లోక్-అదాలత్‌ను సక్సెస్ చేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందిపై ఎస్పీ ప్రశంసలు**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ ::
జాతీయ మెగా లోక్-అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి 717 -- ఐపిసి కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందని,2722- ఇ-పెట్టి, 1429 - డిడి కేసులలో అడ్మిషన్/ జరిమాజన విధించడం జరిగింది. సైబర్ నేరాలకు సంభందించి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 73 సైబర్ క్రైమ్ కేసులలో రూ: 1.32 కోట్లు, ఎఫ్ఐఆర్ లేకుండా 88 కేసులలో 10.83 లక్షల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు కోర్ట్ నుండి అనుమతి పొందడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ పడటం ద్వారా ఇరువర్గాలు సమఉజ్జులు ఉంటారని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు. ప్రత్యేక ఘటన : 2021లో సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్‌లో నమోదైన వరకట్న వేధింపుల కేసులో భార్యాభర్తల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించి, ఐదేళ్లుగా కొనసాగుతున్న సమస్యకు జాతీయ లోక్-అదాలత్ ద్వారా ముగింపు పలికారు. మురళి--శ్రీలేఖ దంపతులను మళ్లీ ఏకం చేసి కుటుంబాన్ని కలిపారు. ఈ సందర్భంగా వారు సంగారెడ్డి జిల్లా పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా పోలీసుల అత్యుత్తమ పనితీరును కొనియాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో చూపిన కట్టుబాటు, సమన్వయం, సేవా భావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి అద్భుతమైన ప్రదర్శనతో జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచిందని ఎస్పీ గర్వంగా తెలిపారు.జాతీయ లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు పి.పి లు, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, ఐ4జ- డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి, లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ ఎస్ఐ, కోర్ట్ డ్యూటీ అధికాలు, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# 18వ పంచముఖి ఉత్సవాలు

**- గోడపత్రిక విడుదల చేసి మఠాధిపతులు**

**-ఏప్రిల్ 2న ఆంజనేయ స్వామి జయంతి**

**- జగద్గురు విగ్రహ ప్రతిష్ఠ**



**జహీరాబాద్, మార్చి 29(ప్రజా జ్యోతి న్యూస్):**
పట్టణంలోని పంచముఖి ఆంజనేయస్వామి దేవస్థానంలో 18వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ, ట్రస్టు సభ్యులు తెలిపారు. ఆదివారం ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, డాక్టర్. సిద్దేశ్వరా నందగిరి మహారాజ్, నందినిగిరి మాతతో కలిసి ట్రస్టు సభ్యులు పంచముఖి ఆంజనేయ స్వామి దేవస్థాన ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 1, 2 తేదీలలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ఆంజనేయస్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయా లని విజ్ఞప్తి చేశారు. నూతన ధ్వజ స్తంభం, నవగ్రహ దేవతల విగ్రహాలతో పాటు జగద్గురు ఆదిశంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తుల రాక కోసం ఇప్పటికే పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ చారి, నర్సింహా రెడ్డి, నరేందర్ చారి, సునీల్ కుమార్, నారాయణ రెడ్డి, క్రాంతి కిరణ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉల్లాస్ అక్షరాస్యత పరీక్ష నిర్వహణ



**కల్హే ర్. 29.మార్చి. (ప్రజా జ్యోతి.):**
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన లోని అన్ని గ్రామాలలో దేశవ్యాప్తంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉల్లాస్' పథకంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో ఆదివారం అక్షరాస్యత పరీక్షను నిర్వహించారు. మండలంలోని మహదేవపల్లి గ్రామంలో పరీక్ష కేంద్రాన్ని సర్పంచ్ నాగదర్ లక్ష్మీ., ఉప సర్పంచ్ లక్ష్మయ్య సందర్శించారు.కల్హే ర్. మార్ధి. బీబీపేట్. కృష్ణపూర్ సర్పంచ్ శశికళ గ్రామపంచాయతీ ఆదరణలో నిర్వహించిన ఉల్లాస్ కార్యక్రమానికి మంచి స్పందన ఉందా అనే ప్రతి ఒక్క మహిళ ఖచ్చితంగా అక్షరాలను నేర్చుకోవాలని ఇంటిని తమ పిల్లలను మంచి సంస్కారవంతులు చేయాలంటే కచ్చితంగా విద్య అభ్యసించి ఉండాలని కావున ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అక్షరాభ్యాసాలు నేర్చుకోవాలని ఆమె తెలిపారు.

# నల్లవాగు ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా సాగునీళ్లు విడుదల

**నల్లవాగు. ప్రాజెక్ట్ ఏ. ఈ. శ్రీ వర్ధన్ రెడ్డి.**

**కల్హే ర్. 29.మార్చి. ప్రజా జ్యోతి:**
సంగారెడ్డి జిల్లాలోని ఏకైక నీటిపారుదల నల్లవాగు ప్రాజెక్టు. సంయుక్త మండలాలైన కల్హే ర్.సిర్గాపూర్ మరియు పొరుగు జిల్లా అయినా కామారెడ్డి లోని తిమ్మ నగర్ మారదండ తదితర గ్రామాల రైతులకు లబ్ధి చేకూరుతుంది కుడి ప్రధాన కాలువ ద్వారా ఆదివారం సాగునీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఏఈ శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు. రబీ పంటల కోసం చివరి విడతగా 60 క్యూసెక్కుల నీటిని వదిలినట్లు పేర్కొన్నారు. రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని, కాలువల్లో విద్యుత్ మోటార్లు పెట్టరాదని సూచించారు. ప్రతి నీటిబొట్టు తమ తమ పంట పొలాలకు తప్ప ఏ ఇతర అవసరాలకు వాడుకోవడమే ఒకరి పొలంలో వెళుతున్న నీటిని కావులలో కొట్టేసి నీటిని వృథా చేయడం మంచిది కాదని ప్రత్యేక సబర్సబుల్ మోటర్లను కాలువలో వేసి నీటిని చూడడం మంచిది కాదని పరివాహకములో పంట పండిస్తున్న రైతులకు నష్టం కలిగించిన వారు అవుతారు కావున అట్టి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుంది రైతు కు నష్టం చేయడం మంచిది కాదని తెలిపారు ఎడమ కాలువ కింద ప్రస్తుతానికి అవసరం లేనందున నీటిని విడుదల చేయలేదని ఆయన స్పష్టం చేశారు.




# బొమ్మారెడ్డి గూడెం లో శ్రమదానం





అందోలు, మార్చి29, (ప్రజాజ్యోతి):
చౌటకూర్ మండలం బొమ్మరెడ్డి గూడెంలో ఆదివారం సర్పంచ్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శ్రమదానం నిర్వహించారు. ప్రతి ఆదివారం శ్రమదానం చేసుకుంటూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. సర్పంచ్ గా తాను బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఆదాయ పన్ను శాఖ జాయింట్ కమిషనర్ ఐఆర్ఎస్ సుధాకర్ నాయక్ మమ్మల్ని మంచి మార్గంలో గైడ్ చేస్తున్నారన్నారు. వారు సూచించిన విధంగా బొమ్మా రెడ్డి గూడెంలో 4వ ఆదివారం పల్లె పకృతి వనం లో శ్రమదానం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు, పరిశుభ్రంగా ఉంచుకునేందుకు గ్రామంలోని యువకులు, పెద్దలు కలిసి రావడం సంతోషంగా ఉందన్నారు. అ వ ం ా ల్య వె ై న సమయాన్ని కేటాయించి శ్రమదానం నిర్వహిస్తుండడం నిజంగా అభినందనీయం అన్నారు. సేవ చేయాలనే ఆలోచన దానిని అమలు చేసే స్వభావం గల నాతోటి గ్రామస్తుల పట్ల నేను గర్వంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యోగులు గణేష్ రావు, హరిసింగ్ టీచర్, గ్రామస్థులు నందులాల్, సర్వన్, బొమ్మరాజు రమేష్, బైరు అశోక్,ఆంజనేయులు కిట్టు, విగేష్, పాండ్యా, రాజు, అరుణ్, అవినాష్, కుమ్మరి శంకర్, కిషన్, మూడ్ విగేష్, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో సర్పంచ్ సునీతమ్మ మరో మైలురాయి



**అందోలు, మార్చి29, (ప్రజాజ్యోతి):**
హామీల అమలులో సర్పంచ్ సునీతమ్మ మరో మైలురాయి దాటుకొని తన మార్క్ ను కొనసాగిస్తున్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామ సర్పంచ్ సునీత మహిపాల్ సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా గ్రామంలోని రాము-భవానీల కూతురు హన్విక నామకరణ మహోత్సవానికి తన అనుచరులతో కలిసి స్వయంగా హాజరై రూ.3000 ల నగదును కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా గ్రామస్తులకు సొంత నిధులతో నెరవేర్చే కొన్ని హామీలను ప్రకటించామని అందుకు అనుగుణంగా ఆడపిల్ల సంతానంగా పొందిన రాము-భవానీలకు 'ఆడబిడ్డ కు ఆత్మీయ కానుక' ను ఈ రోజు అందజేసినట్లు తెలిపారు. ఆడపిల్ల సంతానంగా జన్మించిన దంపతులు అదృష్టవంతులని, ఆడపిల్లలను భారంగా భావించే కాలం పోయిందని, సమాజంలోని లింగ భేదాల అసమానతలు తొలగిపోవాలని, ఆడబిడ్డల ఆలనా పాలనా పట్ల ఆదరణ పెరగాలని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తాము తమ మేనిఫెస్టోలో ఈ హామీని పొందుపరిచినట్లు పేర్కొన్నారు. అన్విక నామకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దంపతులకు 'ఆత్మీయ కానుక' అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్, మాజీ ఎంపిటీసి బాలయ్య, వార్డు సభ్యులు మోహన్, నాయకులు నర్సింలు, విష్ణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఆరోగ్యానికి స్విమ్మింగ్ ఉత్తమ మార్గం: నిర్వాహకులు రషీద్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 29:**
వేసవి కాలం ప్రారంభంలోనే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు శరీరానికి చల్లదనం పొందేందుకు స్విమ్మింగ్ పూల్‌ను వినియోగించుకోవాలని నారాయణఖేడ్ పట్టణం జిజాల్‌పూర్ శివారులో గల స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు రషీద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ..వేసవిలో స్విమ్మింగ్ చేయడం వల్ల శరీరానికి చల్లదనం లభించడమే కాకుండా శారీరక దృఢత్వం కూడా పెరుగుతుందని చెప్పారు. చిన్నారులు, యువత, పెద్దలు ఇలా ప్రతి వయస్సువారు సరైన జాగ్రత్తలతో స్విమ్మింగ్ అలవాటు చేసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా స్విమ్మింగ్ పూల్‌లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, నీటిని తరచూ శుభ్రపరుస్తూ భద్రతా చర్యలు పాటిస్తున్నామని తెలిపారు. స్విమ్మింగ్‌కు వచ్చే వారు కూడా పూల్‌లోకి దిగే ముందు శరీరాన్ని శుభ్రం చేసుకోవడం, నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం అవసరమని సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లలు స్విమ్మింగ్ పూల్‌లో ఆనందంగా గడుపుతూ ఈత నేర్చుకుంటూ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుంటున్నారని, వారి కోసం ప్రత్యేక శిక్షణతో పాటు భద్రతా ఏర్పాట్లు కూడా చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ఈ వేసవిలో స్విమ్మింగ్ పూల్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని కొనసాగించాలని ఆయన కోరారు.



# చిన్న అల్లం ముక్క.ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకుంటే. కడుపు.ఉబ్బరాన్ని . క్రిములను శుభ్రం చేస్తుంది

### ప్రకృతి అందించిన గొప్ప వరం





**కల్హేర్. 29.మార్చి. (ప్రజా జ్యోతి ):**
ప్రపంచంలోని ఏ ఇల్లు అల్లం ముక్క ఉన్న ఏ ఇల్లు లేదు అల్లం ముక్క ద్వారా ఆరోగ్యానికి ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి ప్రతి వంటలో కచ్చితంగా అల్లాని వెల్లుల్లి కలిపి వాడుతూ ఉంటారు వాటి యొక్క లాభాల గురించి చాలా తక్కువ తెలుసు. అల్లం యొక్క ఉపయోగాల గురించి తెలుసుకోవడం మంచిది.. అల్లం ముక్క నమిలితే ఏమవుతుందో తెలుసా? చాలా మందికి ఉదయం నిద్రలేవగానే వేడి వేడిగా ఒక కప్పు అల్లం టీ గొంతులో పడాల్సిందే. టీకి ఆ ఘాటైన రుచి, సువాసన రావాలంటే అందులో కాస్త అల్లం దంచి వేయాల్సిందే అని అందరూ భావిస్తుంటారు.అయితే అల్లం కేవలం టీ రుచిని పెంచే ఒక మసాలా దినుసు మాత్రమే అని మీరు అనుకుంటే పొరపాటే.అల్లం ఒక సహజ సిద్ధమైన ఔషధ గని. పోషకాలతో నిండిన అల్లం మన ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. రోజువారీ ఆహారంలో భాగమైన అల్లాన్ని ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక చిన్న ముక్కను నమలడం వల్ల మన శరీరానికి కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇక్కడ చూడండి.**బరువు తగ్గింపు - జీర్ణ వ్యవస్థ మెరుగుదల:**బరువు తగ్గాలనుకునే వారికి అల్లం ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. అల్లంలో ఉండే అద్భుతమైన మూలకాలు శరీరంలోని మెటబాలిజం (జీవక్రియ) రేటును అమాంతం పెంచుతాయి. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు వేగంగా కరిగిపోవడం ప్రారంభమవుతుంది. తద్వారా మీ బరువు తగ్గే ప్రయాణం మరింత సులభతరం అవుతుంది.అంతేకాకుండా ఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం నమలడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ముఖ్యంగా మలబద్ధకంతో బాధపడేవారు రోజూ ఉదయం ఔషధ గుణాలున్న చిన్న అల్లం ముక్కను తినడం అలవాటు చేసుకుంటే..ఆ సమస్య నుంచి సులభంగా శాశ్వత విముక్తి పొందవచ్చు.**బాడీ డిటాక్స్ - రోగనిరోధక శక్తిని రెట్టింపు:**మన శరీరంలో ప్రతిరోజూ పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపడంలో అల్లం అద్భుతంగా సహాయపడుతుంది. ఉదయాన్నే అల్లం తీసుకోవడం వల్ల రక్తంలోని మలినాలు తొలగిపోయి శరీరం అంతర్గతంగా శుభ్రపడుతుంది.అలాగే అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని రెట్టింపు చేస్తాయి. దీంతో అనేక రకాల ఇన్ఫెక్షన్లు, సీజనల్ వ్యాధులపై పోరాడే శక్తి శరీరానికి లభిస్తుంది. **గుండె భద్రం - షుగర్ కంట్రోల్:**శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అల్లం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా కాపాడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలోనూ అల్లం సానుకూల ప్రభావం చూపుతుంది.మధుమేహం ఉన్నవారు అల్లాన్ని మితంగా తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి మనసుకు ప్రశాంతతను ఇవ్వడంలో కూడా అల్లం బాగా పనిచేస్తుంది.**ఈ జాగ్రత్తలు తప్పనిసరి:**అల్లం ఆరోగ్యానికి ఎంత మంచిదైనప్పటికీ, దీనిని మోతాదుకు మించి తీసుకోకూడదు. అల్లాన్ని అతిగా వాడటం వల్ల సానుకూల ఫలితాలకు బదులు కడుపులో మంట, ఉబ్బరం, విరేచనాలు వంటి ప్రతికూల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.ముఖ్యంగా లో బీపీ (తక్కువ రక్తపోటు) తో బాధపడే రోగులు అల్లానికి దూరంగా ఉండటమే మంచిది. అలాగే, రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే తక్కువగా ఉన్నప్పుడు (లో షుగర్) కూడా అల్లం తీసుకోకూడదు. ఈ వ్యాసంలో అందిస్తున్న సూచనలను సలహాలను తమ దగ్గర డాక్టర్లను యొక్క పర్యవేక్షణలో అనుసరించాల్సిన అవసరం ఉంది కావున ఎవరికి వారు విధిగా ఉపయోగించుకోవడం మంచిది కాదని నిపుణులు తెలుపుతున్నారు కేవలం అవగాహన కొరకే లాభనష్టాల గురించి వివరించడం జరిగింది. గమనించగలరు.

# ఎస్ ఎచ్ జి మహిళలకు 'ఉల్లాస్' పరీక్ష

### చింతకుంట పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఢిల్లీ బృందం

**అందోలు, మార్చి29, (ప్రజాజ్యోతి):**
స్వయం సహాయక సంఘాల మహిళలకు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 'ఉల్లాస్' పరీక్ష నిర్వహించారు. మహిళలు అక్షరాస్యతలో సాధించిన ప్రగతిని పరీక్షించేందుకు ఉల్లాస పరీక్ష నిర్వహించగా అందోలు మండలంలోని చింతగుంట లో జరిగిన 'ఉల్లాస్' పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించేందుకు ఢిల్లీ బృందం వచ్చారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖాముఖి మాట్లాడి మహిళల్లో అక్షరాస్యత ఆవశ్యత గురించి వివరించి చెప్పారు. భవిష్యత్తు అంతా డిజిటల్ యుగం కానుందని అందుకు అనుగుణంగా మహిళలు తమను తాము మార్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం సహాయక సంఘాల మహిళలతో ప్రత్యేకంగా సమావేశమై



స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు లబ్ధి పొందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుల నుండి రుణాలు సకాలంలో అందుతున్నాయా అని.. అవి తిరిగి చెల్లించడంలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గ్రూపుల ద్వారా వ్యాపారాలు నిర్వహించే అవకాశాల గురించి వారితో ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్, వార్డు మెంబర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివో, సీసీ, ఢిల్లీ బృందం పాల్గొన్నారు.

# అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం. కలెక్టర్

**భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత**

**దుర్గామాత ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి.**

**కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు,**

**ఏడుపాయల వన దుర్గ భవాని మాతనుదర్శించు కున్న జిల్లా కలెక్టర్ దంపతులు**





**మెదక్ (ప్రజాజ్యోతి ) 29 మార్చి ః**

మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం అని.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకు ని మొక్కులు చెల్లించుకు న్నారు.ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఏడుపాయల దుర్గా భవానీ దేవత యొక్క అత్యంత గౌరవనీయమైన మందిరంగా పేర్కొన్నారు . కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటా రని అన్నారు.మామూలు రోజుల్లో ఒక మాదిరిగా ఉండే భక్తుల రద్దీ ఆదివారాలలో అధిక సంఖ్యలో భక్తులు తాకిడికనుగుణంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా భక్తులకు సౌకర్యాలు ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రతంగా ఉంచడంలో నిర్వాహకుల సేవలను కలెక్టర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఈవో వీరేశం సిబ్బంది శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.

# కంది మండలం పరిధిలోని జుల్కల్ గ్రామంలో నిన్న రాత్రి విషాదం

**-భర్త మరణంతో మానసికంగా కృంగిపోయి మమత ఇద్దరు పిల్లలను చంపి, ఆమె ఆత్మహత్యకు పాల్పడిన ఘటన**

**-ఘటన స్థలానికి చేరుకొని, క్లూ టీమ్స్ సహాయామతో పరిస్థితిని సమీక్షించన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**





**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**

సంగారెడ్డి జిల్లా కంది మండలం పరిధిలోని జుల్కల్ గ్రామంలో ఒక మహిళ మరియు ఆమె ఇద్దరు చిన్నారులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సంఘటనా స్థలానికి చేరుకుని, క్లూ టీమ్స్ సహాయంతో ఘటనపై సమగ్రంగా పరిశీలించారు. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు.మృతురాలు మమత. భర్త పట్నం ప్రవీణ్ జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, మానసికంగా కృంగిపోయిన మమత ఈ రోజు మధ్యాహ్నం తన ఇద్దరు పిల్లలను గొంతు నులిమి చంపి, అనంతరం ఇంటి దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. అసలు మరణ కారణాలపై స్పష్టత కోసం దర్యాప్తు కొనసాగుతుందని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రజలు సమస్యలను ఒంటరిగా భరించకుండా, కుటుంబ సభ్యులు లేదా సన్నిహితులతో పంచుకోవాలని సూచించారు.

# ధర్మమే జీవన మార్గం

**- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి**

**- ముగిసిన వసంత నవరాత్రులు**



**జహీరాబాద్, మార్చి 29(ప్రజా జ్యోతి న్యూస్):**

మన జీవితాన్ని సత్యం, న్యాయం, మంచి ప్రవర్తన, మానవత్వం, సేవాభావం, బాధ్యతతో నడిపించడమే నిజమైన జీవన విధానం అని, ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతి సంప్ర దాయాలను పాటించాలని మహామండలేశ్వర్ బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ సంస్థాన్ పీఠాధి పతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. ఆదివారం మనూరు మండలం బేల్లాపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజు ఆధ్వర్యంలో పూజ్యశ్రీ ఆనందగిరి మాత గత 9 రోజులుగా నిర్వహించిన వసంత నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా ముగిశాయి. ముగింపు రోజున గణపతి పూజ, కలశ స్థాపన, లలిత సహస్రనామ పారాయణం, చండీ పారాయణం, చండీ హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళ హారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనామృతాన్ని అందించారు. దేవీ ఉపాసనతో మనస్సు శుద్ధి చెంది ధర్మ మార్గంలో నడిచే శక్తి కలుగు తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ సేవాభావంతో జీవించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ నందినిగిరి మాత, కాజి దత్తు రెడ్డి, పట్లోళ్ల పండరినాథ్ పాటిల్, మేకల దత్తు రెడ్డి, శ్యామ్ న్న పాటు వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా జోడు లింగాల జోగినాథుడి రథయాత్ర



**అందోలు, మార్చి29, (ప్రజాజ్యోతి):**

:జోగిపేటలో జోడు లింగాల జోగినాథుడి రథయాత్ర శనివారం రాత్రి కన్నుల పండువగా కొనసాగింది. అందోలు మండలం జోగిపేట పట్టణంలో ప్రతి ఏటా ఉగాది పండగ సందర్భంగా ప్రారంభమయ్యే జోగినాథ స్వామి ఉత్సవాలను నిర్వాహకులు ఈసారి కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. జోగినాథ జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పురాతన నిర్మాణం గౌని వద్ద ఉంచి అలంకరించిన రథానికి శాస్త్రోత్తంగా పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. రథ పోచమ్మ గల్లి గుండా కొనసాగుతూ హనుమాన్ చౌరస్తా మీదుగా జోగినాథ ఆలయం వరకు అంగరంగ వైభవంగా సాగింది. కన్నుల పండుగగా సాగిన రథయాత్రలో పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రథయాత్ర ను వీక్షించేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు తండోపతండాలుగా రావడంతో జోగిపేట పట్టణం జన సంద్రంలా మారింది. **జోగినాథుడి రథ విశిష్టత** ఃసంగారెడ్డి జిల్లా జోగిపేట జోగినాథ గుట్టపై కొలువైన శ్రీ జోగినాథ స్వామి రథం తెలంగాణలోనే అత్యంత విశిష్టమైనదిగా ఎత్తైన లోహ రథాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ రథం సుమారు 50 అడుగుల ఎత్తు కలిగి ఉంటుంది. ఈ రథాన్ని 30 టన్నుల ఇనుముతో అత్యంత పటిష్టంగా రూపొందించారు. ఐదు అంతస్తులుగా నిర్మించబడిన ఈ రథంలోని అంతస్తుల్లో వరుసగా నందీశ్వరుడు, గణపతి, దుర్గామాత, నాగసర్పం తో పాటు ఆలయ ప్రధాన దైవమైన జోగినాథ స్వామి విగ్రహాలను ఏర్పాటు రథ యాత్ర ను నిర్వహిస్తారు. పట్టణంలోని పురాతన నిర్మాణం గౌనీ వద్ద నుండి రథయాత్ర ప్రారంభమై జోగినాథ గుట్టపైకి కొనసాగుతుంది. ఈ రథం రాష్ట్రంలోని అత్యంత ఎత్తైన లోహ రథంగా గుర్తింపు పొంది ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుంది. **ఎడ్ల బండ్ల ఊరేగింపు** ఃజాతరలో భాగంగా ఆదివారం సాయంత్రం ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు జోగినాథ ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షిణలు నిర్వహించేందుకు ఎడ్లబండ్లను సుందరంగా ముస్తాబు చేసి ఆటపాటలతో డబ్బు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఎడ్లబండ్ల ఊరేగింపు చూసేందుకు పరిసర గ్రామాల భక్తులు, యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



# అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామి కళ్యాణం





**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 29 :** కొల్చారంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో ఎంతో ఘనంగా రెండు రోజుల పర్యంతం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మొదటి రోజు శనివారము గణపతి పూజ గౌరీ పూజ స్వస్తి పుణ్యాహవాచనము నవగ్రహారాధన సర్వతో భద్రమండలి లింగతోభద్ర మండలి వాస్తు మండ పారాధన స్వామివారి మూల విరాట్ విశేషంగా అభిషేకము రుద్రోహరము బియ్యం సుంకు కార్యక్రమాలు జరిగాయి. రెండవ రోజు ఆదివారము ఉదయము స్వామి వారి ప్రస్థానం, అగ్నిగుండములు శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి వారి కళ్యాణము వీరశైవ ఆగమోక్త ప్రకారంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సంగమేశ్వర స్వామి, బక్కయ్య



స్వామి, యోగేశ్వర స్వామి ,మహేష్ స్వామి, శివప్రసాద్ శాస్త్రి, ప్రవీణ్ స్వామి, ప్రభులింగం స్వామి, సిద్ధు స్వామి తదితరులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొరంపల్లి రాణి గోపి, వార్డు సభ్యులు ఎండుగుల కృష్ణ, వనమాల శ్రీధర్,ఆర్కేల నాగరాజు, ర్యాగల్ల ఆనంద్, ర్యాగల్ల నర్సిములు, జయరాం రెడ్డి,జూలకంటి సంఘమేశ్వర్,జెట్టబోయిన రాజు,ర్యాగల్ల శ్రీకాంత్,ఎండుగుల యాదగిరి, శేఖర్,జెట్టబోయిన రాజు,జెట్టబోయిన శ్రీశైలం,రాయగిరి, ఎండుగుల శ్రీశైలం, శివకుమార్,కిషోర్, ఎండుగుల ఆంజనేయులు, కాడిగే యాదయ్య,చింతల గారి మల్లేశం, గుండు లక్ష్మినారాయణ,లల్లూ తదితరులు ఉన్నారు.

# శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ప్రత్యేక వైద్య శిబిరం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 29:** ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్య కార్యక్రమంలో భాగంగా శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు (మార్చి 30, 2026) ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించబడుతోంది. ఈ శిబిరంలో మొత్తం ఆరు వైద్య విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలు అందించనున్నారు. అందులో ప్రసూతి మరియు స్త్రీరోగవైద్యం, చిన్నపిల్లలవైద్యం, ఎముకలవైద్యం, కంటి వైద్యం,సాధారణ వైద్యం మరియు దంత వైద్యం విభాగాలు ఉన్నాయి. సంబంధిత నిపుణ వైద్యులు ఉదయం 10 గంటల నుండి ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండి రోగులకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందించనున్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి సాయి సౌమ్య కోరారు.

# భక్తిశ్రద్ధలతో లో శ్రీ కోదండరామస్వామి పల్లకి సేవలు




**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 29:** శివ్వంపేట మండల కేంద్రంలో శ్రీ కోదండరామస్వామి పల్లకి సేవలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయం నుంచి ప్రారంభమైన పల్లకి ఊరేగింపు గ్రామ వీధులంతా భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. "రామ రామ" నామస్మరణతో భక్తులు ఊరేగింపులో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. మహిళా భక్తులు శ్రీరాముడికి మంగళ హారతులు ఇస్తూ,పూలతో పల్లకిని సాదర స్వాగతం పలుకుతున్నారు. పల్లకి సేవలో చిన్నారుల నుంచి పెద్దల వరకు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తుల సందడి మధ్య పల్లకి గ్రామంలోని ముఖ్య వీధుల గుండా ప్రదర్శనగా తీసుకెళ్లబడింది. ఈ సందర్భంగా వేద పండితులు,గ్రామ పురోహితులు శాస్త్రుల వామన శర్మ మాట్లాడుతూ,ఈ ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం,ఆలయ పూజారి చందు కలిసి ఒక ప్రకటనలో ఏప్రిల్ 2వ తేదీ గురువారం రోజున గరుడసేవను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ గరుడసేవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# అక్రమ ఇసుక రవాణాపై డిఎస్పి నరేందర్ గౌడ్ ఉక్కుపాదం

**రాత్రి వేళలో ప్రత్యేక పోలీస్ బృందాల తనిఖీలు**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 29:** వెల్దుర్తి మండలం పంతులపల్లి -- బస్వాపూర్ గ్రామ శివారులో 28.03.2026 అర్ధరాత్రి సమయంలో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు గుర్తించి అడ్డుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వెల్దుర్తి మండలంలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణా జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం లేదా రవాణా చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ హెచ్చరించారు.

# గ్రామీణ విద్యాభివృద్ధికి ఉల్లాస్ బాటలు

**ఏటీఎం సుభాష్ గౌడ్**





**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 29 :** వెల్దుర్తి మండలంలోని గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా, అక్షరాస్యత పెంపు, విద్యా అవగాహన విస్తరణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో మంచి స్పందనను సాధిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ఏపిఎం సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామాల వారీగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీసీలు, వివోఏలు తదితర సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్దలు, చదువు మానేసిన వారు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం సుభాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అక్షరాస్యత శాతం పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.

# నేడే శివ్వంపేటలో తై బజార్ టెండర్ వేలం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 29:** శివ్వంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీకి సంబంధించిన తై బజార్ టెండర్ వేలం నేడు (సోమవారం) నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తై బజార్ టెండర్‌ను బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలంలో స్థానిక గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ముదిరాజ్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తుల సమక్షంలో ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని,అత్యధిక మొత్తాన్ని కోట్ చేసిన వారికి టెండర్ కేటాయించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు విజయవంతం చేయాలని ఆమె కోరారు.



# అందోలు మళ్లీ ఎస్సీ రిజర్వుడు గానే ఉండనుందా


**- 1952 తొలిసారి ఎన్నికలు ఆ పై ఓ దశాబ్ద కాలం అన్ రిజర్వుడ్ గా- 1967లో ఎస్సీ రిజర్వుడు గా మారి, ఆరు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వుడ్ గానే.- నియోజకవర్గాల పునర్విభజనలో మారనున్న బౌండరీలు**

**- అదే జరిగితే అందోలు మళ్లీ ఎస్సీ రిజర్వడ్ గానే ఉంటుందనే జోరు చర్చ- అసంతృప్తి వ్యక్తపరుస్తున్న ఆశావాహులు- అల్లాదుర్గం లేదా వట్పల్లి కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త నియోజకవర్గం ఓపెన్ మహిళ లేదా ఎస్సీ మహిళగా ఉండే చాన్స్**





**అందోలు, మార్చి29, (ప్రజా జ్యోతి):** అందోలు మళ్లీ ఎస్సీ రిజర్వుడు గానే ఉండనుందా ఆరు దశాబ్దాల తర్వాత కూడా అందోలులో ఎస్సీ రిజర్వేషన్ కొనసాగనుందా అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నియోజకవర్గాల బౌండరీలు మారినా అందోలు అన్ రిజర్వుడు గా మారే దాఖలాలు సమీప భవిష్యత్తులో అగుపించడం లేదనే పుకార్లు స్థానికంగా షికారు చేస్తున్నాయి. నియోజకవర్గం ఏర్పడిన తొలినాళ్లలో దశాబ్ద కాలం అన్ రిజర్వుడ్ గా కొనసాగి, 1967లో ఎస్సీ రిజర్వుడుగా మారింది. 1952–85 వరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని కొనసాగించింది. 1985లో తొలిసారిగా టీడీపీ అభ్యర్థి మల్యాల రాజయ్య విజయం సాధించగా 1989లో దామోదర రాజనర్సింహ మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. 1998లో జరిగిన ఉప ఎన్నికల్లో సినీనటుడు బాబూమోహన్ ఎన్నికై, తిరిగి 1999 సంవత్సరంలో రెండో సారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది మంత్రిగా పనిచేశాడు. ఇప్పటికి 15 సార్లు ఎన్నికలు జరిగితే అందులో ఎనిమిది సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నాలుగుసార్లు తెలుగుదేశం అభ్యర్థులు, ఒక్కసారి ఇండిపెండెంట్ అభ్యర్థి, రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. **రిజర్వుడు స్థానాల మార్పు చేర్పుల్లో ప్రభుత్వ నిబంధనలు** :భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 332 ప్రకారం, ఒక రాష్ట్రంలోని మొత్తం జనాభాలో ఎస్సీల జనాభా ఏ నిష్పత్తిలో ఉంటుందో, అదే నిష్పత్తిలో శాసనసభ సీట్లను వారికి రిజర్వ్ చేయాలి.డీలిమిటేషన్ కమిషన్ సాధారణంగా రిజర్వుడ్ స్థానాలను వివిధ ప్రాంతాలకు విస్తరించేలా రొటేషన్ పద్ధతిని కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. ఒకే నియోజకవర్గం దశాబ్దాల తరబడి రిజర్వుడ్‌గా ఉంటే, ఇతర ప్రాంతాల్లోని వారికి కూడా అవకాశం కల్పించేందుకు 'రొటేషన్' విధానాన్ని పరిశీలిస్తుంది. అయితే ఇది పూర్తిగా కమిషన్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, నియోజకవర్గాల సంఖ్యను పెంచడం లేదా రిజర్వేషన్లను మార్చడంపై 2026 వరకు నిషేధం ఉంది. కాబట్టి, 2026 తర్వాతే కొత్త నియోజకవర్గాల ఏర్పాటు మరియు రిజర్వేషన్ల మార్పు ప్రక్రియ మొదలవుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 334 ప్రకారం, చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కాలపరిమితికని 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు, ఈ రిజర్వేషన్లు కేవలం 10 ఏళ్ల పాటు మాత్రమే ఉండాలని నిర్ణయించారు. ప్రతి పదేళ్లకు ఒకసారి పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేస్తూ ఈ రిజర్వేషన్లను పొడిగిస్తూ వస్తోంది. 2020లో చేసిన 104వ రాజ్యాంగ సవరణ ప్రకారం, ప్రస్తుతం ఈ రిజర్వేషన్లు 2030 జనవరి 25 వరకు అమలులో ఉంటాయి. ఇంకా ఈ వర్గాలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక సమానత్వం లభించలేదనే కారణం చేత ప్రభుత్వం ఈ గడువును పొడిగిస్తూ వస్తుంది. **ఉమ్మడి మెదక్ జిల్లాలో కీలకమైన నియోజకవర్గంగా అందోల్** :ఉమ్మడి మెదక్ జిల్లాలో అందోల్ అత్యంత కీలకమైన నియోజకవర్గంగా ఉంది. ఇది పూర్వం నుంచి రాజకీయ చైతన్యానికి మారుపేరుగా నిలుస్తున్నది. గత కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ నుండి ఎమ్మెల్యేగా ఏ పార్టీ అభ్యర్థి గెలుపొందితే రాష్ట్రంలో అదే పార్టీ అధికారంలో ఉంటుందనే సెంటిమెంట్ కొనసాగుతోంది. అందోలు 2008కి ముందు జనరల్ స్థానంగా ఉండేది. 2008 పునర్విభజనలో ఎస్సీ జనాభా నిష్పత్తి ఆధారంగా ఇది ఎస్సీ రిజర్వుడ్ స్థానంగా మారింది. ఇక్కడి నుంచి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, ప్రముఖ నటుడు బాబు మోహన్ వంటి వారు ప్రాతినిధ్యం వహించారు. రాజనర్సింహ కుటుంబానికి అందోలుతో దశాబ్దాల రాజకీయ అనుబంధం ఉంది. **డీలిమిటేషన్ పై కమిషన్ దే తుది నిర్ణయం** :అందోల్ నియోజకవర్గంపై పునర్విభజన ప్రభావం ఎంత అనేది డీ లిమిటేషన్ కమీషన్ యే నిర్ణయిస్తుంది. ఒకవేళ కొత్త జనాభా లెక్కల ప్రకారం అందోల్ కంటే ఇతర నియోజకవర్గాల్లో ఎస్సీ జనాభా శాతం గణనీయంగా పెరిగితే, అప్పుడు రిజర్వేషన్లు మారే అవకాశం ఉంటుంది. లేదంటే అందోలు ఎస్సీ స్థానంగానే కొనసాగనుంది. జనాభా పెరిగినప్పుడు ఒక నియోజకవర్గంలోని కొన్ని మండలాలను తీసి పక్క నియోజకవర్గంలో కలపడం లేదా కొత్త మండలాలను చేర్చడం వంటి పనులు డీలిమిటేషన్ కమిషన్ చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో దాదాపు సమాన సంఖ్యలో ఓటర్లు ఉండేలా చూడటంతో పాటు కొత్త జనాభా లెక్కల ప్రకారం, ఎస్సీ లేదా ఎస్టీ జనాభా ఏ నియోజకవర్గంలో ఎక్కువగా ఉందో గుర్తించి, దానికి అనుగుణంగా రిజర్వేషన్లను మారుస్తుంది. దీనిపై కమీషన్ దే తుది నిర్ణయం. **2026 తర్వాత ఏం జరగవచ్చు** :నియోజకవర్గాల విభజన చట్టం ప్రకారం తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 119 నుండి 153 కి పెరిగే అవకాశం ఉంది. సీట్లు పెరిగితే, ఎస్సీ రిజర్వుడ్ స్థానాల సంఖ్య కూడా ప్రస్తుతం ఉన్న 19 నుండి 24-25 వరకు పెరగొచ్చు. **అందోలు ఎస్సీ రిజర్వేషన్ మారే అవకాశం ఉందా** :సాధారణంగా ఎస్సీ జనాభా శాతం ఒక జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఎక్కువగా ఉంటుందో దానికే రిజర్వేషన్ ఇస్తారు. అందోల్ ప్రాంతంలో దశాబ్దాలుగా ఎస్సీ జనాభా గణనీయంగా ఉండటం వల్ల, ఇది రిజర్వుడ్ స్థానంగానే కొనసాగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే కొత్తగా ఏర్పడే నియోజకవర్గాల్లో ఎస్సీ జనాభా శాతం అందోలు కంటే ఎక్కువగా ఉంటేనే మార్పు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే సంగారెడ్డి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో రెండు నియోజకవర్గాలు జహీరాబాద్(72,294), అందోలు(50,844) మాత్రమే అత్యధిక ఎస్సీ జనాభా కలిగి ఉన్నాయి.మిగతా మూడు నియోజకవర్గాల్లో సంగారెడ్డి(35,701), పఠాన్ చెరువు(48,700), నారాయణఖేడ్(48,820) నియోజకవర్గాల్లో ఎస్సీ జనాభా తక్కువగా ఉంది. **నియోజకవర్గాల బౌండరీలు మారితే అందోల్ రిజర్వేషన్ మారుతుందా** :నియోజకవర్గాల బౌండరీలు మారినా అందోలు రిజర్వేషన్ మారే అవకాశం సమీప భవిష్యత్తులో లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అందోలు నియోజకవర్గానికి కేంద్రంగా ఉండే అందోలు-జోగిపేటకు భౌగోళికంగా దూరంగా ఉన్న మునిపల్లి, రాయికోడు మండలాలు అందోలు నియోజకవర్గం నుండి విడివడినా నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర, కొల్చారం మండలాలు అందోలులో కలిసే అవకాశం లేకపోలేదు. ఎలా చూసినా ఆందోలు అన్ రిజర్వుడ్ గా మారే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి అయితే పునర్విభజన కమీషన్ ఏ మేరకు దీనిపై కసరత్తు చేస్తుందో వేచి చూడాల్సిందే.. **అందోలులో మరో రిజర్వుడ్ నియోజకవర్గం** :తెలంగాణ ప్రాంతంలో పెరగనున్న అసెంబ్లీ స్థానాల్లో సుమారు 50 స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయబడతాయి. ఆ లెక్కన కొత్తగా ఏర్పడే నియోజకవర్గాలు మహిళలకే కేటాయించబడతాయి. జిల్లాలోని అందోలు పరిధిలో అల్లాదుర్గం లేదా వట్పల్లి కేంద్రంగా ఓపెన్ మహిళ లేదా ఎస్సీ మహిళగా ఓ నియోజకవర్గం ఏర్పాటు జరగవచ్చునేది రాజకీయ విశ్లేషకులు, ప్రముఖులు చర్చించుకుంటున్నారు.




# మండుతున్న ఎండలు

**- వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 29:**మార్చి చివరి వారంలోనే ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రమాదం పెరుగుతోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, బయట పని చేసే కార్మికులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. రోజంతా తగినంత నీరు తాగడం చాలా అవసరం. దాహం లేకపోయినా తరచూ నీరు తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి లోపం రాకుండా చూడాలి. మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవాలు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఉప్పు, చక్కెర కలిపిన ఓఆర్ఎస్ ద్రావణం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి బయటకు వెళ్లడం తగ్గించాలి. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే తలకు గుడ్డ లేదా టోపీ ధరించడం, గొడుగు ఉపయోగించడం మంచిది. లైట్ కలర్, సడలైన బట్టలు ధరించడం ద్వారా శరీరంపై వేడి ప్రభావం తగ్గుతుంది. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్త పడాలి. ఇళ్లలో చల్లటి వాతావరణం ఉండేలా చూడాలి. గాలి ప్రసరణ ఉండేలా కిటికీలు తెరవడం, ఫ్యాన్ లేదా కూలర్ వినియోగించడం మంచిది. సరైన జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బను సులభంగా నివారించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.ఎండాకాలంలో శరీరానికి నీరు, ఉప్పు లోపం రాకుండా చూసుకోవడం అత్యంత ముఖ్యశీ. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప వైద్యుడిని సంప్రదించాలి, తలనొప్పి, తల తిరగడం, అధిక జ్వరం, చెమటలు రాకపోవడం, అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించి ద్రవాలు ఇవ్వాలి.

**డాక్టర్ డిగ్గే బాబు**

# బాసరలో మహదేవ్ కాటి వేడుకలు

**పురవీధుల్లో మహదేవ్ కాటి సంబరాలు**

**బాసర మహిళలు హారతులతో స్వాగతం పలికిన మహదేవ్ కాటిని**

**బాసర మార్చ్ 29 (ప్రజా జ్యోతి) :**
బాసర మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ చిట్టెపు సంఘం ఆధ్వర్యంలో మహదేవ్ కాటి కన్నుల పండుగగా నిర్వహించారు ముందుగా బాసరలోని పవిత్ర గోదావరి లో మహదేవ్ కాటికి జలాభిషేకాలు చేసి మహా హారతి ఇచ్చారు బాసర పురవీధుల్లో ఊరేగింపుగా మహదేవ్ కాటిని ఎత్తుకొని ఊరేగింపుగా జంగమప్ప నాగేష్ ఇంటి వద్ద ప్రతిష్ట చేశారు ఈ కార్యక్రమంలో బాసర గ్రామస్తులు వీరశైవ లింగాయత్ చిట్టెపు సంఘం వారు గ్రామస్తులు కలిసి ఊరేగింపుగా బుర్ర గణేష్ హనుమాన్ దగ్గర ఉంచుతారు ఈ కార్యక్రమంలో నాగేష్ అప్ప పీరన్ రావు ముఖిడి శంకర్ రాజు దేశాయ్ విజ్జు దేశాయ్ బండారి ఆనంద్ చిట్టెపు రామారావు బాబురావు నర్సింగ్ రావు సతీష్ హనుమాన్లు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ని కలిసిన నూతన బార్

**అసోసియేషన్ అధ్యక్షులు మట్టేరీ రాజశేఖర్ తదితరులు**

**ఖానాపూర్ మార్చి 29( ప్రజా జ్యోతి ) :**
నిర్మల్ జిల్లాఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైనమట్టేరీ రాజశేఖర్,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా తదితర న్యాయవాదులతో కలిసి కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.